# గూడూరువాసికి రోటరీ అత్యున్నత పురస్కారం

**గూడూరు పట్టణం, న్యూస్‌టుడే :** గూడూరుకు చెందిన రోటరీక్లబ్ మాజీ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డికి రోటరీ ఇంటర్నేషనల్ అత్యున్నత సేవా పురస్కారం లభించింది. దానిని ఆయన బెంగళూరులో ఇటీవల ఇంటర్నేషనల్ గవర్నర్ కల్యాణబెనర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 250 దేశాల్లోని 22 మంది బోర్డు డైరెక్టర్లు తాను క్లబ్‌కు, సమాజానికి ట్రస్ట్ ద్వారా అందించిన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ఇచ్చారన్నారు. జిల్లాలో దొడ్ల భరత్‌కుమార్‌రెడ్డి తర్వాత దీనిని తానందుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రోటరీలో చిన్న వయస్సులోనే గవర్నర్‌గా ఎంపికై తన పరిధిలోని క్లబ్‌ల నుంచి రూ. కోటి విరాళాలు సేకరించి ఇంటర్నేషనల్ క్లబ్‌కు అందించి ప్రశంసలు అందుకున్నట్లు చెప్పారు. రోటరీ, డ్రీం ఇండియా తరఫున సమాజానికి మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ, డ్రీం ఇండియా సభ్యులు ఆయనను అభినందించారు. ఈ సమావేశంలో రోటరీ, డ్రీం ఇండియా సభ్యులు బి.దశరథరామిరెడ్డి, కె.మునిగిరీష్, రోటరీ గూడూరుశాఖ అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణారెడ్డి, మయూరి శ్యామ్, రొటేరియన్లు దయాకర్‌రెడ్డి, ఎస్.వి.నాగేంద్రప్రసాద్, హరిశ్చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సురేంద్రరెడ్డిని అభినందిస్తున్న రోటరీ, డ్రీం ఇండియా ఫౌండేషన్ సభ్యులు



కల్యాణబెనర్జీ నుంచి పురస్కారం అందుకుంటున్న సురేంద్రరెడ్డి